దసరా సెలవులు రెండ్రోజు లున్నాయనగానే సుభద్ర దగ్గర్నించి వుత్తరం వచ్చింది.

"సిరి తాతయ్యవాళ్ళు సెలవుల్లో వేట పెట్టేరు. నువ్వుకూడా వస్తే బావుంటుంది. నీకోసం చూస్తుంటాం."

కాలేజీలో క్వార్టర్లీ పరీక్షలు పూర్తయ్యాయి. రొటీన్ వర్కులోంచి కొంత విశ్రాంతి. వస్తున్నానని సుభద్రకు వుత్తరంరాసి, ప్రిన్సిపాల్ తో చెప్పేసి బయల్దేరాను.

సుభద్రా వాళ్ళూరు చేరేసరికి ఉదయం పదిగంటలైంది. దారిలో అటూ ఇటూ సపోటా చెట్లు. అవి దాటితే కొబ్బరి చెట్లు. ఎంచక్కా వుంది ప్రకృతి.

"రండన్నయ్యా రండి....మీ కోసమే చూస్తున్నాను." కుర్చీలో కూర్చున్న సుభద్ర లేచి ఆహ్వానించేడు.

మనిషి బాగా మారేడు. పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. దూరంనుంచి చూస్తే ఆంగ్లో-ఇండియన్లా వుంటాడు. ఆ పొడవూ, పటిమ ఆ ముఖ వర్చస్సు చూస్తే నిజంగా రాజకుమారుడిలాగానే వుంటాడు.

స్నానం అవీ చేసొచ్చాక అసలు విషయం చెప్పేడు. క్రితం వేసంగి తర్వాత ఎవరూ వేటకి వెళ్ళలేదట. పెద బావాజీ, మిరియాల సాయిబూ, సిరి ఉరఫ్ బైరాగి తాతయ్య, మేజర్ శంకరం మామయ్య అందరూ ఈ మధ్య కల్సి చాలా రోజులైందట. అంచేత మొన్న పొలం పన్లు చూసుకోటానికొచ్చినపుడు పెద్ద బావాజీయే ఈ విషయం కదిపి సుభద్రని వేట సరంజామా ఏర్పాటు చేయమని చెప్పి, అందరికీ కబురు చెయ్యమన్నార్ట. అందరికీ కబుర్లు వెళ్ళేయి. ఇక రావాలి- పెద్ద బావాజీ నిన్న సాయంత్రమే వచ్చేసేర్ట.

పిచ్చాపాటీ మాట్లాడుకుంటుంటే పెద్ద బావాజీ వచ్చేరు.

"ఏవోయ్.... దాట్లబాబూ.. ముందుగా వచ్చేసేవన్నమాట...."

"ఆయ్...." అన్నాను. ఆయనొచ్చినందుకు గౌరవసూచకంగా లేచి ఆయన మడత మంచమ్మీద కూర్చున్నాక మేవిద్దరం కూర్చున్నాం.

పెద్ద బావాజీ ఏం మాట్లాడలేదు. అదే ఠీవి. అవే మీసాలు, అదే పంచకట్టు, అవే పాంకోళ్ళు. బ్రతికి చెడినా అలా కనిపించని వ్యక్తిత్వం. ఒకప్పుడు ఆయన్ని చూస్తే జనం తమ పాపాలు పోతాయనుకునేవారు. అలాంటి నిప్పులాంటి వంశంలో పుట్టిన కలుపు మొక్కలవల్ల సర్వం పరువూ ప్రతిష్ఠ మచ్చుకైనా కనబడకుండా పోయాయి. కూతురు విజయ ఎవణ్ణో వూరూ పేరూ- కనీసం డబ్బూ కూడా లేనివాడితో లేచిపోవటం, కొడుకు, ఊరూ....పేరూ, ఇల్లూ, డబ్బు అసలే లేదనుకోండి అలాంటి కడజాతి దాన్తో సంబంధం పెట్టుకుని, నలుగురి



నోట్లోనాని. ఆఖరికి అందరికీ తెల్సిపోయాక. ఆ. పిల్లజనం. పెళ్ళి చేసుకోమని లోగిలిమీద పడితే రాత్రికి రాత్రే పరారీ కావడం.

ఈ రెండూ ఆయనను దెబ్బతీసిన విషయాలు.

పరువు, సంప్రదాయం, ప్రతిష్ఠ, గౌరవం వీటిచూరులను పట్టుకుని వ్రేళ్ళాడే పెద్దవాళ్ళలాగా యిప్పుడిప్పుడు పుట్టుకొస్తున్న కొత్త తరాన్ని వుండమంటే ఉండలేరు. అలాంటి వాటిగురించి బెంగపెట్టేసుకుని, బెంబేలుపడే స్వభావం కాదు పెద్ద బావాజీది.

అంచేత పోయినాళ్ళ గురించి, పోయిన ఆస్తి గురించి వేటి గురించీ బాధపడలేదు. ఉన్న ఆస్తితో, అర్ధాంగితో తన మట్టుకి

**వేటాడటానికి వెళ్ళిన దివాణం పెద్దలు ఆఖరుకి వేటాడింది భోజనం పెట్టిన లక్ష్మినా?**




# దివాణం- దద్దాలవేట

దాట్లనారాయణమూర్తిరాజు

తనకేం లోటులేకండా బ్రతుకుతున్నారు.

"సిరి తాతయ్యా వాళ్ళెప్పుడొస్తామన్నారు...."

"బహుశా సాయంత్రం లోగా దిగుతారు...." సుభద్ర అన్నాడు.

సిరి తాతయ్య అసలు పేరు బైరాగి తాతయ్య. కుర్రకారుకు ఆయన ముచ్చట్లు ఒక సరదా. పాతతరానికీ, కొత్తతరానికీ, సంప్రదాయానికీ, ఆధునికానికీ ఆయన జీవితం ఒక వంతెన. రాజుల హుందాలకూ, రాజీలకూ ఆయన ఒక ప్రతినిధి. ఆయన ఎరగని విద్యలేదు. పేకాట, జూదం, రేసులు, ఆట, పాట, వేటల్లో ఆయనది ఎప్పుడూ పైచెయ్యే. ఆయన విజయనగరం దివాణంలో పని చేసినప్పుడు వెలగబెట్టిన రాసిక్యత గురించి ఇప్పటికీ కథలుగా చెప్పుంటే అమరావతి కథల్లాగా, విజయనగరం కథలు అని నాలాటివాడెవడైనా రాసుకోవచ్చు.

తర్వాత మిరియాల సాయిబు. ఆయన అసలు పేరు మస్తాన్‌సాయిబు. దృఢ శరీరం. పనసపండు వంటి చాయ. ఆయన పూర్వులు నిజాంల దగ్గర పనిచేశార్ట. ఆ తర్వాతర్వాత ఎలా ప్రాపకం సంపాదించేరో తెలీదు కానీ విజనగరం రాజుల ఆప్తవర్గంలో చేరారు. వీళ్ళ తాతగారు విజయనగరం ఆంధ్రభోజునకు ఉర్దూ ఉపాధ్యాయులు. మరీ చెలికాడు. అప్పటి రాజుల రోజుల మోజులన్నీ పోయాయి. వనంలో కొట్టేసిన గంధంచెట్టు తాలూకు వాసనలు వీచినట్టుగా, అలాంటి వాసనలతో అలంకారప్రాయంగా వున్నారు. మిరియాల టీ తాగి, మూడు గుర్రాల బీడీ వెలిగించడం ముందు మరే ఆనందమూ, మందూ పనికిరావని ఆయన వాదన. ఆ అనుభవం ఆ తాదాత్మ్యత ఆయన్దే. కానీ వేట మెలుకువలు, పొదుపులూ ఆయనకు తెలిసినట్టుగా రాజులకు కూడా తెలీవనిఅంటారు.

ఇహ శంకరం మావయ్యగురించి. ఆయన కొన్నాళ్ళు మిలిట్రీలో పనిచేసి, ఏదో యుద్ధ సమయంలో దొరికిన డబ్బుతో తప్పించుకునివచ్చి పట్నంలో ఓ సినిమా హాలు కట్టి, కాలుమీద కాలు, మీసమ్మీద చెయ్యీ వేసుకుని హాయిగా బ్రతుకుతున్నారు.

మధ్యాహ్నం భోజనాలయ్యాక చావిట్లో పేకాడుతున్నాం- బావాజీ, నేనూ, సుభద్రానూ.

అప్పుడు దిగడ్డారు మిరియాల సాయిబు, శంకరం మావయ్యానూ.

మూడు దాటింతర్వాత టీ పుచ్చుకుంటున్న సమయంలో మిగతా రాజులు విచ్చేశారు. వస్తూ వస్తూ బైరాగి తాతయ్య పాతకాలం ఈటెలు శుభ్రం చేయించి పట్టుకొచ్చేరు.

లోకాభిరామాయణం అయ్యేక 'స్పాటు' నిర్ణయించేరు. చుట్టుపక్కల అడవులన్నీ చూసినవే. వెలగాడ, పెదమజ్జిపాలెం, వెదుళ్ళ వలస- ఈ కొండలన్నీ కొట్టినపిండే" ఎంత దేవుర్లాడినా కాళ్ళు పీకుడే తప్ప కూన దక్కదు." అన్నారు సిరి తాతయ్య.

"మరి?"

"ఈసారి చింతపల్లి వేద్దాం" అన్నారు శంకరం మావయ్య.

"అలాగే కానీయండి" పెద్దబావాజీ హుషారిచ్చేరు. ఈలోపల ఈ మూడ్రోజులకీ ఏమేవి సరంజామా ఉండాలో అనుకున్నాక, సుభద్రా, నేనూ హాట్ డ్రింక్సుకి విజయనగరంవెళ్ళాం. వచ్చేం.

ఎయిర్ బేగుల్లో సర్దేం. ప్రయాణానికి శంకరం మావయ్య జీపు వుండనే వుంది. బైల్దేరే ముందు బావాజీఅక్కడ ఏర్పాట్లకు ఎవరికో ఫోన్ చేశాడు.

## మనిషి - శిల

మనిషి శిలవద్దకు వెళ్ళాడు
మరీ అంత కాఠిన్యం పనికిరాదన్నాడు
నీ గుండె అంత బండను కానులే-
అన్నది శిల
తన్నుతాను తెలుసుకుని మనిషి
తన్నుకున్నాడు గిలగిల.

-డాక్టర్ దాశరథి

పదహారు మైళ్ళు హైవేరోడు అక్కణ్ణించి నాలుగు మైళ్ళు నాటుదారి.

వెన్నెల రాత్రులు.

పల్లెటూరి అమ్మాయి తురుముకున్న మల్లెపూల గుత్తుల్లాగ వెన్నెల కుప్పలు. దారంటా అటూ,ఇటూ తుప్పలు. వెన్నెల పడి సాగదీసిన వెండి తీగల్లా మెరుస్తున్న అడవి తీగలు. రాజులకు పలాం చేయడానికి సిద్ధంగా వున్నట్టుగా తాటిచెట్లు. మెల్లగా శబ్దం చేస్తూ అభిసారికల్లా పోతున్న ఏరులు. ఎత్తిఎత్తి అడుగు వేస్తున్న అమ్మాయి పట్టీల శబ్దంలా అక్కడక్కడ ఆకుల గలగల.

ఒంటిగంటైంది చేరేసరికి. ఫోన్ చేయడం మంచిదైంది. రెండు కాటేజ్‌లు ఏర్పాటు చేశారు. అక్కడ ఒక గదిలో సామాన్లు సర్దుకున్నాక రెండో గదిలో పడకలు ఏర్పాటు చేసుకున్నాక 'అమ్మణ్ణి తియ్యరా' అన్నారు శంకరం మావయ్య.

'ఒ.టి.' తియ్యబోయాడు సుభద్రం.

"అదుంచు. త్రిబులెక్స్ తియ్యి" అన్నారాయన. కేరీజీలో తెచ్చుకున్న ఫిష్‌ఫ్రై, ఆమ్లెట్స్, కాష్యూనట్ ఫ్రైస్, చికెన్‌జాయింట్స్, ప్లేట్లలో అమర్చాను.

ఆరుగ్లాసులు సర్దేను.

ఫస్టు రౌండు అయ్యాక అంతవరకూ నిశ్శబ్దంగావున్న వాతావరణం కబుర్లలోకి దిగింది.

"కవాబుల్లేవా ...." అన్నారు సాయిబు.

"ఈ అర్ధరాత్రి యెవరు వేపిస్తార్రా.. సాయిబూ...." అన్నారు పెద్ద బావాజీ చనువుగా.

"పిత్త పరిగిల రాజువి .... కవాబుల్లేకండా మందేవిట్రా .... అసలైన కవాబులు తింటే నువ్వింతటి మాటనవ్...." సాయిబు మరీ చనువుగా అన్నారు.

"బోడి కవాబులు.... మా పులావుల దగ్గర దిగదుడుపేరా వకీరూ...." అలా వాళ్ళమాటలు కవాబుల దగ్గర ప్రారంభమై, పూతచుట్టల దగ్గర చుట్టలు తిరిగి చిత్రంగా రాజకీయపు సముద్రంలో పడిపోయాయి.

వెంట్రుక నెరిసినా, వయసు నెరవని బైరాగి తాతయ్య దుప్పాడ నాయురాలి గురించి ఎత్తేరు. ఆ మాటల్ని శంకరం పెద్దాపురం చినబేబివరకూ మోసుకెళ్ళేరు.

మరి నేనూ, సుభద్రా మిగిలాం.రెండో రౌండు పూర్తయింది.

"రీటా ఉపాధ్యాయ్ అనీ" ప్రారంభించీ, వాళ్ళిద్దరూ తిరిగిన భీమిలి బీచులూ జూలాజికల్ పార్కులు, గడిపిన సింహాచలం చందన గెస్టుహౌసులు. వెళ్ళిన జగదాంబా ఎలిజబెత్ టేలర్ పిక్చర్లూ అన్నీ చెప్పి.... "పెళ్ళిచేసుకుందామనుకుంటున్నాను.... బావాజీ ఏఁవంటారో" అని ఏఁవంటావన్నట్టుగా ఆగేడు.

నేనేవన్లేదు.

మూడో రౌండుకూడా అయింది.

'పుద్ద'యి పోయింది.

"బావా.... నువ్వు తప్పని చేశావోయ్. ఇన్నేర్పాట్లు చేసినోడివి, ఆ ఏర్పాటు చేస్తే నీ పేరు చెప్పుకునేవోడిని...." తడబాటు మాటల్తో అన్నారు శంకరం మావయ్య.

"ఆ.... ఏర్పాటుంటే.... పోసుకోరు కవుర్లున్నూ.... నువ్వూ. నీలాటి 'హిజ్రా' గాడితో ...." సాయిబు అన్నారు.

"నేను హిజ్రాగాణ్ణో కానో.... నీకేం తెల్సు.... తీసుకురా. చూపెడతాను...."

"పూడబొడిచావులే...."

"తీ....స్కు రా....ర్రా....రండ్రో...."

దాదాపు ఔటయిపోయే సమయం అది.

"ఒరే....పూడ్కో....అరే.... సుభ..ద్రం....అణ్ణిపట్టు....కో...." పెద్దబావాజీ.

శంకరం మడతమంచమ్మీద అడవి పందిలా పడిపోయారు.

సాయిబు మూడు గుర్రాల బీడీ వెలిగించి, గట్టిగా దమ్ముపట్టి, పొగపీల్చి వదుల్తున్నారు.

బైరాగి తాతయ్య, పెద బావాజీ పేకాట మొదలెట్టారు. మధ్యమధ్య బైరాగి తాతయ్య పల్లెపదాలు పాడుతున్నారు.

సుభద్రం కర్రకుర్చీమీద కూర్చుని కాళ్ళని వెదురు తడకకి ఆన్చి కూర్చున్నాడు.

టైమెంతయిందో తెలీదు. గదిలో లైటు వెలుగు మరీ మసక అవడం వల్ల వాచిలో ముళ్ళు ఎటిన్నించెటు వెళ్తున్నాయో తెలీటం లేదు.

కీచురాళ్ళ శబ్దం, ఏవో పురుగుల శబ్దం, దూరంగా ఏట్లో కప్పల బెకబెక. అకస్మాత్తుగా వింటే భయం పుట్టించేవిగా వున్నాయి.

రెడ్‌విల్స్ వెలిగించి పొగ రింగు రింగులుగా వదుల్తున్నాను.

"చాల్రోజులైంది...." అన్నాడు సుభద్ర.


"దేని....కి."

"ఆడ గాలికి...." నవ్వేను, తర్వాత





శుభ్రమైన
పిండివంటలకు
వెట్ గ్రైండర్స్‌ను
ఉపయోగించండి
సేల్సు మరియు
రిపేరు చేయువారు
లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్
గవర్నమెంట్ హాస్పటల్ ఎదుట
స్టేషన్‌రోడ్ : గుంటూరు



అండమాన్ జోకులని ఏవో చార్‌మీనార్, కుతుబ్‌మినార్ జోకులు చెప్పి కునుకులోకి జారేడు సుభద్రం.

నేనెప్పుడు నిద్రలోకి జారేనో నాకు తెలీదు.

*   *   *

చుట్టూ పచ్చటి కొండలు. కాటేజ్‌కి ఎదురుగా మైదానం. దాటివెళ్తే సన్నపాటి కనుమ. ఆ కనుమకి ఆనుకుని సన్నటి ఏరు ఆకలీ, నిద్రా, పెళ్ళాం, వుద్యోగం అన్నీ మానేసి హాయిగా వుండిపోతే ఎంత బావుంటుంది అన్పించింది నాకు.

ఉదయం టిఫినయ్యాక శంకరం, సాయిబూ ఇద్దరూ వెళ్ళి స్పాటు ఒకసారి చూసొచ్చారు. వస్తూ దార్లో గాలికూనల్ని సంపాదించి తెచ్చేరు.

పది గంటలౌద్ది.

"దండాలయ్యగోరు ...." పెద్ద బావాజీ దండం పెట్టిన వ్యక్తులవేపు చూసేం డబల్ బేరల్ గన్నుని తుడుస్తున్నాం నేనూ, సుభద్రానూ.

"రాయుడు పంపించేడా ...." అన్నాడు పెద్ద బావాజీ.

"ఆయ్ ...." అన్నారు వాళ్ళు. వాడికి ఏభై దాటి వయసుంటుంది. నెరిసిన తల. సన్నంగా పొడవుగా జుబ్బా. పంచె కట్టాడు. దండకి కాశీతాడు. మెడలో పూసలు. ముడతలుపడ్డ నుదురు. పెద్ద కళ్ళు. పనివాడిలా లేడు, పనిచ్చేవాడిలా వున్నాడు.

"నీ కూతురా...." తలవూపాడు బైరాగి తాతయ్య ప్రశ్నకు.

"నా పేరు రావులండి....దాని పేరు లచ్చిమండి'' అన్నాడు వాడు.

అందరి చూపులూ దానిమీదేవున్నాయి.

సన్నంగా పొడవుగా వుంది. తండ్రి లాగే పెద్ద కళ్ళు. సూదిముక్కు. కోల గెడ్డం. చెవులకి ఎర్రరాళ్ళు. మెడలో పసుపురంగువీ, నల్లనివీ పూసలు. జాకెట్టు లేదు. చీర కొంగుని నడుంచుట్టూ తిప్పి బిగించి కట్టింది. హిందీనటి పల్లె పిల్ల వేషం వేసినట్టుగా వుంది. నల్లదనంలోకూడా మెరుపు వుంటుందని తెలిసింది.

"వంటకో మనిషి కావాలని కవురు పంపించేర్ట. రాయుడుబాబు పంపించేడు."

"అవునోయ్...."

"నీ పిల్లకు వంటొచ్చా ...."

"వచ్చుబాబూ.... అది వండుతాది.... నేను పైపన్లు సూస్తాను ఆపై మీ దయ.." అన్నాడు రావులు.

తూడు ఇటుకరాళ్ళు పేర్చి, కర్ర


## ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126


**SUPREME CORPORATION (BANKERS)**

F-15, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.



**రూపానికి రూపం-గుణానికి గుణం!**




**ఫిలిప్స్ వేలియంట్** 4 బ్యాండ్లు


- పుల్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్
- స్లైడ్ కంట్రోల్స్
- క్రోమ్ పుష్ బటన్లు
- సులభంగా కరంటుకు మార్చుకోవచ్చు

రూ. 615

ఆడియోవిజన్, ప్రకాశం రోడ్, విజయవాడ–2. ఫోన్ : 76369.

Ganesh






**ఒకే ఒక స్టాపేక్ తలనొప్పిని త్వరగా శమనము చేయును**

- జలుబు మరియు ఫ్లూ
- వొంటి నొప్పి
- పంటి నొప్పి

మొదలగు వాటికీ ఉపయుక్తం




PR-9091-A

పుల్లలు పెట్టి అన్నం వండింది. ఎక్కణ్ణుంచో వాళ్ళ నాన్న తెచ్చాడు పీతలు. పులుసు వండింది. ఆ రకమైన భోజనం చేయడం అదే ప్రథమం. మా రుచిగా వుంది.

వండుతున్నంతసేపూ ఎవరో ఒకరు లక్ష్మితో మాట్లాడుతూనే వున్నారు. అందరికీ నవ్వుతూనే సమాధానాలిచ్చింది. భోజనాలయ్యాక అందరూ కాసేపు 'కార్డ్స్' ఆడుకుని రెస్టు తీసుకున్నారు.

ఎదురుగా సరుగుడు తోట నీడలో కార్పెట్ పరచుకుని కూర్చున్నాం సుభద్రా, నేనూ. ఖాళీ కళ్యాణీ బీర్ బాటిల్‌ను గిరవాటేస్తూ అన్నాడు సుభద్ర.

"గుంట బాగుంది గురూ...."

"అయితే ఏఁవంటావ్...."

ఏవన్లేదు.

మాట్లాడకండా చాలాసేపు కూర్చున్నాక —

"అయ్యగారూ.... ఇక్కడున్నారా.." అనుకుంటూ చేతిలో రెండు టీ కప్పుల్తో వచ్చింది లక్ష్మి.

వంగొని టీ కప్పు ఇస్తున్నపుడు ఆచ్ఛాదనలేని వక్షోజాలు మెరుపు కళ్ళల్లో ఎండ పడినట్టుగా జిగేల్మంది.

ఆబగా చూశాం. మా చూపులు మాకు తెల్సు. దొరికితే దక్కించుకోవాలనే తపన అది.

ఖాళీ కప్పుల్ని తీసుకుని వెళ్ళిపోతున్నపుడు కదలాడే పిరుదుల కదలికలకు నా మాట వదిలేస్తే, సుభద్ర పిచ్చెత్తిపోయేడు.

సాయంత్రంవరకూ ఆ పిల్ల కబుర్లే.

రాత్రయింది.

జీపులో సామాన్లు సర్దేడు రావులు.

బైల్దేరేసరికి తొలిజాము దాటింది. ముందుసీట్లో పెద్దబావాజీ, శంకరం మావయ్య. సాయిబూ కూర్చున్నారు.

వెనక సీట్లో నా ప్రక్క సుభద్రం. ప్రక్కన బైరాగి తాతయ్య. మా కెదురుగా లక్ష్మి వాళ్ళ నాన్న. శంకరం మావయ్య డ్రైవింగ్‌లో ఎక్స్‌పర్ట్. జీపు జోరుగా పోతోంది.

తలకెక్కుతున్న మందు నిషాలా చీకటి రానురానూ చిక్కనౌతోంది.

కుదుపుకుదుపుకీ. నిద్రలోతవ్వుకుంటున్న లక్ష్మిపైటవేపు ఆశగా చూస్తున్నాడు సుభద్ర.

నిన్న మధ్యాహ్నంనుంచీ సుభద్రకి వేటమీద సరదాపోయింది. వాడి మనసంతా ఆ పిల్లవేపే. వుండుండి ఆ పిల్లవేపు శంకరంమావయ్య అద్దంలోంచి, కబుర్లు చెప్తూ సాయిబు, జోకువేస్తూ పెద్దబావాజీ. 'అమ్మడూ' అంటూ బైరాగితాతయ్య. ఏఁవీ అనకండా నేను, ఏదో అంటూ సుభద్రా మాట్లాడ్డానికి ప్రయత్నిస్తూనే వున్నాం.

స్పాటు చేరుకున్నాం.

వెన్నెల ఆ పిల్ల కళ్ళ తళుకులా వుంది. వంటి మెరుపులా వుంది. బైరాగి తాతయ్య ఈటెలు తీసుకున్నారు. సాయిబు గాలి కూనల్ని, పెద్దబావాజీ టార్చినీ, నేను రైఫిల్‌నీ, నా వెనక సుభద్ర, రావులూ వున్నాం.

చెట్టు క్రింద ఒక్కత్తీ వుంది లక్ష్మి.

"లక్ష్మి రాదా" అన్నాడు సుభద్ర.

"దానికలవాటే. భయంలేదు.... వుండగలదు. మనం నడొచ్చు. నడండిబాఁవు."

రావులు ముందు నడక నడిచేడు. అందరూ నడుస్తున్నాం. వెనక్కి చెట్టు దగ్గర నిలబడ్డ లక్ష్మిని చూస్తూ నడుస్తున్నాడు సుభద్రం.

ఇంతకు పూర్వం మందసా కోనల్లోకి వేటకు వెళ్ళినపుడు జరిగిన కథలు చెప్తున్నారు శంకరం మామయ్య.

"పురుగూ.... పుట్టా.... జాగ్రత్త లైటు వెయ్యరా.. అబ్బాయ్.." జాగ్రత్త పరుస్తున్నారు పెద్దబావాజీ.

పొదలు జీబురుగా వున్నాయి. రాన్రానూ దారిలేకండా వరసగా బ్రహ్మజెముడు డొంకలు. అప్పుడే జంతువు వెళ్ళిపోయిన అడుగుల గుర్తులు. గాలికూనలు కూడా అచేపరుగు తీశాయి "భౌ, భౌ" మంటూ.

"పంది కూనల్రా?" అన్నారు బైరాగి తాతయ్య.

"ఇక్కడ మాటేస్తేసరి...." పొదలో నన్ను కూర్చోమన్నారు. నలుగురూ నాలుగు వేపుల సర్దుకున్నారు.

వాతావరణం వుత్సాహకరంగా వుంది. త్రిబులెక్స్ క్వార్టర్లు, అందరి జేబుల్లోంచీ బైటకొచ్చాయి. మొదటి రౌండు, రెండో రౌండు కూడా అయింది.

ఎక్కడా గొడ్డు అలికిడి లేదు.

ఏదో చెట్టుచాటున బీడీ వెలిగించి నిలబడ్డాడు సాయిబు.

"సుభద్రా... సిగరెట్టివ్వరా...." శంకరం మావయ్య అడిగేరు.

ఎక్కడా సుభద్ర లేడు.

"ఎక్కడికెళ్ళంటాడు."

"కడుపునొచ్చుంటాది. వెళ్ళుంటాడు" అన్నారు పెద్దబావాజీ. అరగంటయింది రాలేదు.

"కొంచెం ముందుకెళ్ళి చూద్దాం...." అన్నారు బైరాగి తాతయ్య.

"వద్దు.... ముందు ముసురుగా ముళ్ళ పొదలు.... పరిక్కంపలు" జాగ్రత్తిచ్చేరు పెద్దబావాజీ.

గంట గడిచింది.

ఆయాసపడుతూ వచ్చేడు సుభద్ర.

"దొరికిందా...."

"పడిగాపులు పడుతున్నాం.... ఎటెళ్ళిపోయావ్" అన్నారు శంకరం మావయ్య.

బదులు లేదు. బాగా తాగున్నాడు వాసన మరీ గుప్పుమంటోంది. నిలబడలేకపోతున్నాడు. చెట్టుకి చేరబడి కూర్చున్నపుడు చూశాను. నుదుటిమీద. చేతులమీద గీసుకున్నట్లుగా మసగ్గా నెత్తురు చారలు.

రెండు గంటలు గడిచేయి. వెన్నెల మసకబడుతోంది. ఆఖరికి కొంచెం ముందుకి నడిచేం. అయినా దేని జాడా లేదు.

"వేట ముహూర్తం బాగులేదు. తుది జాము దాటింది. మరే జంతువూ రాదు కానీ వెనక్కి తిరగండి...." సాయిబు అన్నాడు.

విసుగ్గా వెనక్కి తిరిగేం. అలా పొదమాటున కూర్చోవడం వల్ల కాళ్ళు నొప్పులు పుట్టేయి. నీరసంగా వుంది. అందరి పరిస్థితీనూ.



అందరి వెనకా నడుస్తున్నాడు సుభద్రం.

"బాగా పుచ్చుకున్నాడు మనవాడు...." అన్నారు బైరాగి తాతయ్య.

"వాణ్ణి కొంచెం పట్టుకో...." అన్నారు పెద్ద బావాజీ. వాడి భుజమ్మీద చెయ్యివేసి నడుస్తున్నాను నేను.

అందరం చెట్టుదగ్గర కొచ్చేసేం.

"లక్ష్మి ఏదీ...." అడిగేరు శంకరం మావయ్య.

"రేత్రయిపోయిందని.... గుడిసెకి పోయుంటాది...." రావులన్నాడు జీపెక్కి.

కాటేజ్‌కి చేరేసరికి దాదాపు తెల్లవారుతోంది. మెలుకువొచ్చేసరికి పన్నెండు దాటింది.

* * *

ఆ మధ్యాహ్నం పెద్ద బావాజీ స్నేహితుడు రాయుడు గారింట్లో లంచ్. అందరం వెళ్ళాం. వెళ్ళేముందు శంకరం మామయ్యన్నారు:

"సరుకైపోయిందోయ్...." అని.

"నే నెళ్తానని" జీపేసుకుని సుభద్రం. బైల్దేరేడు.

భోజనాలయ్యాక తిరిగొస్తున్నపుడను కుంటా సాయిబు అన్నారు :

"ఉదయం నుంచీ ఆ పిల్ల కనబడ్డం లేదు" వాళ్ళ నాన్ననడిగితే "ఒంట్లో నలతగా వుంటే నేనే తొంగోమన్నాను" అన్నాడు వాడు.

సాయంత్రానికి సుభద్రం వచ్చేడు. రాగానే మందు ముందేసుకుని కూర్చున్నాడు. వేటకి రాడట. కాటేజ్‌లోనే వుంటానన్నాడు.

"ఇవాళ ముందుగా వెళ్తే బావుంటుందోయ్...." అన్నారు పెద్ద బావాజీ.

ఏడు గంటలయ్యేసరికి అన్నీ సర్దేరు. జీప్ స్పాట్‌కి చేరేసరికి ఎనిమిదైంది.

వెన్నెల అప్పటికే ఏరులా వుంది.

తుమ్మచెట్ల దగ్గర గుర్తులు చూసి "ఏదుబంది యిప్పటివరకూ తచ్చాడి యిప్పుడే వెళిపోయింది" అన్నారు మస్తాన్ సాయిబు.

"అయితే జాగ్రత్తగా ముందుకి పదండి...." ఉత్సాహంగా అన్నారు బావాజీ.

జీబురుగా బ్రహ్మజెముడు డొంకలు- దారిలేదు. ముందు కెళ్ళడానికి ధైర్యం చిక్కలేదు. ప్రక్కనున్న చెట్టెక్కేను నేను

ఎక్కడా అలికిడి లేదు. తుమ్మపూలని తాసుకొస్తున్న గాలి వాసన హాయిగా వుంది. కొండమీద గాలిచేసే శబ్దం వింతగా వుంది. కీచురాళ్ళ చప్పుడు. అప్పుడప్పుడు

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, అఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రెస్ మెటీరియల్స్, బెడ్ రూము యాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు — వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట...... విజయవాడ-2




✱ వెలువడినవి!
మీకు నచ్చేవి, మీరు మెచ్చేవి
నవసాహితి ప్రచురణలు
మల్లాది వెంకట కృష్ణమూర్తి
✱ దూరం ........ 12.00
✱ నీతి లేని మనుషులు ... 10.00
శీలంశెట్టి రమాదేవి
✱ బొమ్మా - బొరుసూ ...... 13.00
పెద్దిరాజు విమల
✱ మిస్ జ్యోతిర్మయి ..... 10.00
ప్రమీలా జనార్దన్ ..... ✱ అనురాగం ....... 10.00
వి. రాజారామమోహనరావు
✱ మిగిలీ మిగలని అనుబంధాలు 10.00
పుస్తకం ధర M.O. చేయండి!
నవసాహితి బుక్ హౌస్
ఏలూరురోడ్, విజయవాడ-2




కోట్లాది ప్రజలకు ప్రీతిపాత్రమైన అత్యంత విలువైన పుస్తకములు

| | | | |
|---|---|---|---|
| 1. | టైలరింగ్ & కటింగ్ గైడ్ | రు. | 15/- |
| 2. | కోకశాస్త్ర (112 ఫొటోలు) | " | 15/- |
| 3. | 68 పడకగది ఫొటోలు | " | 15/- |
| 4. | ఫొటోగ్రఫీ | " | 15/- |
| 5. | కామసూత్ర | " | 15/- |
| 6. | ప్రైవేట్ ఫొటో ఆల్బమ్ | " | 30/- |
| 7. | డ్రాయింగ్ & పెయింటింగ్ | " | 15/- |
| 8. | దాంపత్య జీవితం | " | 15/- |
| 9. | రేడియో&ట్రాన్సిష్టర్ గైడ్ | " | 30/- |

పోస్టేజి అదనం.

STAR BOOK DEPOT (AJW)
Chhapeti, Aligarh.

ఆరు గుళ్ళ ఆటోమేటిక్ ఇంగ్లీష్ మోడల్ పిస్టల్

లైసెన్సు అవసరంలేదు




దృఢమైన మెటల్‌తో ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో తయారుచేయబడింది. క్రూరమృగాలు మరియు దొంగల బారినుంచి మిమ్ము రక్షింతును. మిరు మిట్లుగొలిపే మంట మరియు పెద్ద ధ్వని వెలువడుతుంది. ధర రు. 66-50 బెల్టుతో ఒరిజినల్ లెదర్ కేసు మరియు 200 గుళ్ళు ఉచితం అదనపు ప్రతి వంద గుళ్ళకు రు. 5/- పోస్టేజి రు. 8-50 అదనం. ఆర్డరు నేడే పంపండి.

VENUS SALES (AJ)
Mahabir Ganj, Aligarh.

ఏవో పక్షులు విదిల్చిన రెక్కల శబ్దం తప్ప అంతా నిశ్శబ్దంగా వుంది.

"నేను అటు ప్రక్కకెళ్ళి చూస్తాను...." శంకరం మావయ్య టార్చి తీసుకుని ఏటి ప్రక్కగా బైల్దేరేడు.

"జాగ్రత్త"-పెద్దబావాజీ

అరగంట గడిచిందనుకుంటాను.

ఏవో కేకలు. స్వరం శంకరం మావయ్యది.

"రక్షించండి.... పాము.... అమ్మ.... హబ్బా.... మావయ్యా...." గబుక్కున నేను చెట్టుదిగి పోయేను. అందరం గాభరాగా, శబ్దం వచ్చినవేపు చీకట్లోకి పరుగు తీశాం. గాభరా. ఏవో ముళ్ళచెట్లు ముళ్ళు వంటికి గుచ్చుకుని ఒకటే బాధ. దూలగుండాకు రాసుకున్నట్టుంది. సాయిబాబు ఒకటే గోక్కోవడం.

ఏటికి పదిగజాల దూరంలో యిసుక తిన్నెమీదపడున్నారు శంకరంమావయ్య. మా అందర్లోకీ ముందుగా పరుగెత్తినోడు రావులు.

"ఏటి బావూ....ఏమైంది...."

అక్కడికి ఆ సమయంలో ఎలా వచ్చిందో తెలీదు. లక్ష్మి జవాబిచ్చింది.

"పురుక్కొట్టేసిందయ్యా.... పెమాదం నేదు.... ఒకటికి బైటకొస్తే కేక ఇన బడ్డాది లగెత్తుకొచ్చేసు...."శంకరం కాలు తన వళ్ళో పెట్టుకుని ఆ పురుగు ఎక్కడ కుట్టిందో ఆ ప్రదేశాన్ని నోటితో పూడ్చి తీకుతోంది.

శంకరం విలవిల్లాడిపోతున్నారు. బాధతోనో, భయంతోనో మెలికలు తిరిగిపోతున్నారు. అటూ ఇటూ బైరాగి తాతయ్య, సాయిబాబూ పట్టుకున్నారు.

మరి కొంత సేపటికి "ఇక పర్వానేదయ్యా...." నోట్లోకి పీల్చిన ద్రవాన్ని తుపుక్కున వుమ్మేస్తూ అన్నది లక్ష్మి.

"బతికించావమ్మా...." కృతజ్ఞతగా నిండుగా అన్నారు పెద్దబావాజీ.

ఇంతట్లో రావులు, అటూ ఇటూ చూసి ఏదో మూలకి పరుగెత్తి ఏవో ఆకులు పిండి రసం తెచ్చి రాశాడు. రెండు చుక్కలు నోట్లో పిండేడు. కొంతసేపటికి ఆయాసపడుతూ, మగతగా కళ్ళు మూశారు శంకరం.

"నేనొస్తానయ్యా...." లక్ష్మిలేచి వెళ్ళిపోయింది.

"వెళ్ళగలవా...." సాయిబాబు.

"ఆ కనబడే నేరడుచెట్టు క్రింద గుడిసే మాది బావు... పర్వానేదు.. అలవాటే.." నెమ్మదిగా అన్నాడు రావులు.

"ప్రమాదం లేగు కదా...." మరోసారి అడిగేరు పెద్దబావాజీ.

"నేదు బాబూ...."

తర్వాత నేనో పక్క, రావులో పక్క పట్టుకుని శంకరాన్ని జీపులోకి తెచ్చాం. ఆయన వళ్ళంతా చెమట్లు పట్టేశాయి.

"పదండి.... మరి లేటైంది.... బైల్దేరిన వేళ మంచిదికాదు...." చిరాగ్గా అన్నారు పెద్దబావాజీ.

కాటేజ్‌కి వచ్చేశాం. శంకరం మావయ్య మంచమ్మీద మరే బాధా లేకండా నిద్రపోతున్నారు. చాలాసేపు మాట్లాడుతూ, మందుతో కాలక్షేపంచేస్తూ గడిపేసేం. బైట ఆకాశం నిర్మలంగా వుంది. చేట్లో బియ్యపుగింజల్లా ఆకాశమ్మీద అక్కడక్కడా చుక్కలు మెరుస్తున్నాయి.

పెద్దబావాజీ వాళ్ళెప్పుడు నిద్రపోయారో తెలీలేదు.

మర్నాడుదయం లేచేసరికి శంకరం నవ్వుతూ కన్పించేరు.

"ఏఁవిటి మావయ్యా.... రాత్రి మీరు గాభరా పెట్టేశారు. ఎలా వుంది. లక్ష్మి లేకపోతే అత్తయ్యకి నేనేం సమాధానం చెప్పేది...."

"అత్తయ్య కాదురా అత్తయ్యలు...." బైరాగి తాతయ్య జోక్కి అందరూ హుషారుగా నవ్వేరు.

ఎప్పుడొచ్చిందో లక్ష్మి అందరికీ 'టీ' యిచ్చింది.

"ఈ రాత్రికి చూసి గొడ్డు దొరికినా దొరకకపోయినా వెళిపోదాం. ఈసారి చూసుకుందాం" పెద్దబావాజీ.

"ఉత్తి చేతుల్తో వెళ్ళడం సిగ్గుచేటు.." బైరాగి తాతయ్య.

"రాత్రి వేటకాదు.... ఇవాళ పగలు సరదాగా వెళ్దాం...." తాజుగా అన్నారు సాయిబాబు.

"అలాగే...."

భోజనాలుచేశాక బైల్దేరేం. శంకరం మావయ్య, సుభద్రా ఇప్పుడు రాలేర్ట. రాత్రికి వస్తామన్నారు.

మేం నల్గురం బైల్దేరేం.

వెళ్ళిన సమయం బాగుంది. పెద్ద కొండెక్కి కోనలోకి దిగుతున్న సమయంలో ఏదో పెద్ద శబ్దంవస్తే అటువేపు చూశాం.

ఏదుబంది.

"తుపాకీ.... తుపాకీ...." అన్నారు పెదబావాజీ.

పదడుగుల దూరం.

"ఈ పెలు విసరండ్రా.... వేగిరం." అప్పుడు జ్ఞాపకానికొచ్చింది. ఈ పెలు మర్చిపోయేం. తుపాకీ సరిచేసేసరికి ఏదుబంది ఎటెళ్ళిపోయిందో తెలీలేదు.

"తెలివితక్కువ దద్దమ్మలతో వచ్చేం.. వెధవలు.... మొద్దులు.... కనబడక కన బడింది.... అది అట్నించిటు వస్తే.... ముక్కు మాడుదాకా దిగడిపోవు.... .... ఈ టెలు అవసరం అని మరీ అన్నాను.... తెచ్చేరూ.... ఇప్పుడైనా తగలడండి...." పెద్దబావాజీకి నిజంగా కోపం వచ్చింది. మర్చిపోవడం అందరి తప్పే. అంచేతే ఎవరూ మాట్లాడలేదు.

గబగబా పరుగెత్తాను జీపుదగ్గరికి. స్టార్టుచేసి త్వరగా పోనిచ్చేను. తురాయి చెట్టు నీడలో కారాపి మెట్లెక్కి లోనికెళ్ళ బోయి ఆగిపోయేను.

"బాఁవూ... సదుకునోళ్ళరు .... గొప్ప కులంల బుట్టినోరు....మీకిది నాయంగా నేదు....వొంటరిదాన్ని సేసి యెగబడ్డం.... బాఁవూ...." లక్ష్మిగొంతు వినబడ్డాది.

"ఒక్కసారే....నీకు డబ్బుకావాలా... చెప్పు....ఏం కావాలి.... పెళ్ళి చేసుకోవాలా....నా కింకా పెళ్ళే కాలేదు.... హాయిగా .... వుండొచ్చు .... నమ్మకం లేదా...." సుభద్ర గొంతు.

"మీ మనువూవొద్దు.... డబ్బూవద్దు.... నన్నొగ్గేయండి...."

"చిక్కిందాన్ని వదలటం మా జాతకంలో లేదు. మర్యాదగా ఒప్పుకో....లేకపోతే నువ్వనేదానివి కనబడవ్...." తాగిన మత్తులో శంకరం మావయ్య మాటలు జోరుగా వున్నాయి.

గదిలోకెళ్ళి ఈ టెలు తీసుకుని తడక లోంచి ప్రక్క గదిలోకి చూశాను. లక్ష్మి చెయ్యి పట్టుకుని శంకరం మావయ్య. గోడకి చేరబడి సుభద్రా వున్నారు.

ఇప్పుఁడేవిటి మార్గం. నాకేం తోచ లేదు. నేను వెళ్ళి ఆపితే ఆగుతారా. నన్ను తన్ని తోసేస్తారు. పెద్దబావాజీని తీసుకు రావడం మంచిది. గబగబా బైల్దేరేను.

"లాభంలేదురా అబ్బాయ్...." రాత్రి క్కాని చిక్కదు. వెళ్ళగానే ఆ మాటకి మరో సమయంలో ఐతే బాధపడేవాణ్ని. ఈ సమయంలో సంతోషించేను.

రావులుగా డక్కడే వున్నాడు. వాడికీ విషయం తెలిస్తే ప్రమాదం.

బావాజీని చాటుకు తీసికెళ్ళి అంతా చెప్పేను. ఆయన బైటకేఁవీ గాభరాపడ కండా—

"రంద్రండి.... వేగిరం బసకు వెళ్దాం అకలేస్తుంది...." అని ప్రక్కన రావుల్తో-

"రావులూ.. పుట్టతేనె తెస్తానన్నావ్... తెళ్ళు .. రాత్రికి వెళ్ళిపోతున్నాం కదా.." అని వాణ్ణి అక్కడే వుంచేశారు. పెద్దబావాజీ తెలివికి నే నాశ్చర్యపోయేను. రాజు లెంత


## సాహిత్య గ్రంథాలు

| | | |
|---|---|---|
| సాహిత్య దర్శనం | —కె. వి. ఆర్. నరసింహం | 50-00 |
| సాహిత్య శిల్ప సమీక్ష | —పింగళి లక్ష్మీకాంతం | 25-00 |
| తెలుగులో చాటుకవిత్వం | —ప్రొ. జి. లలిత | 45-00 |
| సంస్కృత వ్యాకరణ ప్రకాశిక | —కె. ఎ. కృష్ణమాచార్యులు | 25-00 |
| ఆంధ్రభారత కవితా విమర్శనం | —కోరాడ రామకృష్ణయ్య | 20-00 |
| మహాభారతము తత్త్వదర్శనం | —డాక్టర్ రామకోటి శాస్త్రి | 15-00 |
| తిక్కన హరిహరనాథతత్వం | " | 7-50 |
| నూరు వ్యాసాలు | —కె. రాధాకృష్ణ | 10-00 |

మీకు కావలసిన పుస్తకాల ధర M. O. పంపండి. ఒక రూపాయికి వి. పి. పెట్టి పంపుతాము.

క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ 2

"వనితా జ్యోతి" చదవండి!

మహిళ ప్రత్యేకనేస్తం!




Belab BRASSIERES

NO COMPLAINT BRA

MFGRS: R. శంకర్‌దాస్ & కంపెని.

37 దకాలా స్ట్రీట్, బొంబాయి 400 003 • టెలి: 327513

అన్ని ప్రముఖ స్టోరులలో లభ్యం




కైనా తగుదురన్న మాట నిజ౦వనిపించింది.

పదిహేన్నిముషాల్లో కాటేజ్ ముందున్నాం. దిగీ. దిగ్గానే నేనూ బావాజీ గబగబా మెట్లెక్కేం.

"ఎందుకంత గాభరా...." సాయిబూ, బైరాగి తాతయ్య నవ్వేరు.

నే ననుకున్నంతగా అక్కడే౦వీలేదు. ఈజీఛైర్లో కూర్చుని కునుకుపాట్లు పడుతున్నారు శంకరం మావయ్య. సుభద్ర తుంగచాప మీద బోర్లా పడుకునివున్నాడు. ఏమైందో తెలీదు. లక్ష్మి ఎక్కడా కనబడ లేదు.

"ఏం మావయ్య. వే....ట అయిపోయిందా...."

"వేగిరం వచ్చి సే౦వని బాధగావుందా." పెద్దబావాజీ మాటలకు శంకరం ఆశ్చర్యపోయేరు. చాలా సేపయ్యాక సుభద్రని 'సంగతేవిట'ని అడిగేను. 'ఏ౦వీ' లేదన్నాడు. కానీ ఏదో వుందని పించింది నాకు. బదులుకోసం రెండు మూడుసార్లు ప్రయత్నంచేశాను. కానీ సమాధానం 'ఏ౦వీలేదు'.

తర్వాత భోజనాలయ్యాక సుభద్రాన్నీ, శంకరాన్నీ ప్రత్యేకంగా కూర్చోబెట్టి-

"చూడండీ. ఇంత దూరం వచ్చింది ప[illegible]వు పోగొట్టుకోడానికా. ఆలోచించండి. [illegible] పన్దే దొరికిందా... జాగర్త .... [illegible]రోధం మొగటికే మోసం...." [illegible] పెద్దబావాజీ.

[illegible] ముఖం మాడ్చుకున్నారు.

"ఏం జరిగినా.... వెంట రాకుండా తె౦వుల్చుకోండి...." పెద్ద బావాజీ లేస్తూ అన్నారు. ఇద్దరూ దించిన తలలు ఎత్తలేదు.

రాత్రి—

ముందుగా బైల్దేరేం.

పెద్ద కొండ దాటాక కోనముందు వాగు దగ్గర రాళ్ళగుట్ట ముందు మకాం.

అందరూ సిద్ధంగా అన్నీ పట్టుకున్నాం.

శంకరం, సుభద్రా చెరో ఈటే పట్టుకున్నారు. శంకరం టార్చి వెలుగులో ముందుకి వెళ్తున్నారు. ఏదో పంది గురక వినబడితే కళ్ళు చీల్చుకుని అటుచూసి "అటు.... అటు...." అన్నారు బైరాగి తాతయ్య.

అందరం ఎడమప్రక్కకు తిరిగేం.

"ఒరేయ్.... శంకరం.... ఇటురా...." పిలిచారు పెద్దబావాజీ. అప్పుడే పొదల్లోంచి బైటకొచ్చింది. గున్నఏనుగులా వుంది ఏదుబంది. అలాంటిదాన్ని చూడ్డం నాకదే ప్రథమం.

తుపాకీ పేలింది. ఈటెలు విసురుగా వెళ్ళాయి. తప్పించుకుపోయింది. పొదల్లోకి దూరటం నేను బాగానే చూశాను. అందరం జోరుగా, గాభరాగా, పట్టుదలగా ముందుకెళ్తున్నాం. మరోసారి తుప్పల్లోకి తుపాకీ పేలింది.

"అబ్బా...." కేకలు.

"పడిందిరా.... గొడ్డు...." పెద్దబావాజీ ఉత్సాహంగా అన్నారు.

"గొడ్డు కాదు బావాజీ.... ఆ కేకళ్ళు శంకరం మావయ్యవి...."

గోరింట చెట్ల ముందు పందిలా మూల్గుతూ శంకరం మామయ్య.

"అబ్బా.... అబ్బా. బాధ.. నొప్పి.. సేవ్‌మీ.... సేవ్.... మీ...." అరుపులు భయంకరంగా వున్నాయి.

"అన్నీ వీడికే వచ్చాయి....చూడండి. ఏదో కరిచినట్టుంది...." గాభరాగా అన్నారు పెద్దబావాజీ.

టార్చివేసి చూశాం.

రక్తం మడుగు.

"తుపాకీగుండు కాని తగిలిందా...." సుభద్ర సందేహం.

"పేల్చింది ఎడమ ప్రక్కకి.... వీడున్నది ఇటు .... తుపాక్కాదు...." సాయిబు.

నడుం ప్రక్కగా దిగబడ్డ ఏదుబంది ముళ్ళు. లాగడానికి ప్రయత్నం చేశారు బైరాగి తాతయ్య. "వద్దూ, వద్దని" శంకరం అరుపులు. నింపాదిగా అందరం తోడ్కొని జీపుదగ్గరికి వచ్చేం.

"మనం కొట్టిన పంది దెబ్బలకు.... భయపడి. పొదల్లోంచి అటు ప్రక్క వెళ్ళి వాడికి గుద్దుంటాది" పెద్ద బావాజీ చెప్పుకు పోతున్నారు.

రా౦వులు జాగ్రత్తగా ఒడుపుగా. శంకరం నడువుని జాగ్రత్తగా రెండు చేతుల్తో పట్టుకుని ఆ ముళ్ళని లాగుతున్నాడు.

"అ౦టెళ్ళద్దంటే వింటేనా...." బైరాగి తాతయ్య.

"మొండి...." సాయిబు.

ఎలాగైతేనేం రెండు ఏదుబంది ముళ్ళు బైటకొచ్చాయి. దబ్బలాలకన్నా కొంచెం పొడవు. సగంపైన దిగబడిపోయాయి. బైటికి లాగిన ఆ రెండిట్నీ అందరికీ చూపిస్తూ అన్నాడు రావులు,

"ఇదాచ్చర్యం బాబులూ.... ఇంత మొయ్యా దిగడ్డ౦వంటే నేనెప్పుడూ సూణ్ణేదు బా౦వూ........ అదీ చలనంలేని గొడ్డువైతే వూడొస్తాయి కానీ జీవం వున్న దానికి ముళ్ళూడి రావడం. నేను సూణ్ణే.. అదీ ఈ రెండు ముళ్ళూ గుచ్చుకోడం అబ్బురం...."

"నిజ౦వే పంది మనం కొట్టిన దెబ్బ తగిలాక తుప్పల్లోంచి గుట్టమీద కెళ్ళడం నేనూ్చశాను.... ఈడిటున్నాడు.... అదె లాగ.." సందేహం వెళిబుచ్చేరు బైరాగి తాతయ్య.

"ఎలాగో అయ్యింది....చీకట్లో కనబడి చస్తేకదా....వీణ్ణి త్వరగా డాక్టరు దగ్గరికి తీసికెళ్ళే ప్రయత్నం చెయ్యండి...." అసహనంగా అన్నారు బావాజీ

గబగబా సామాన్లు సర్ది, వూరొచ్చేసరికి తెల్లవారుఝాము నాలుగు దాటింది. దాన్లో ఓ చోట యెవరో డాక్టర్ని లేపి ఇంజక్షనిప్పించి ఆయన పర్వాలేదనాక

గ్గానీ మా కూపిరాడలేదు.

"ఈసారి వేట అచ్చిరాలేదు...."

మర్నాడు పెద్దబావాజీ అన్నారు.

నేనేం మాట్లాడలేదు.

కానీ—

ఖుషీలు, మజాలమాట వదిలేస్తే యిక్కడ యెవరికీ అక్కర్లేని సంగతి ఒకటుంది. అదే లక్ష్మి సంగతి. ఆ విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదు. నిజమే! కనిపించని క్రౌర్యాల వెనక, అక్రమాల వెనకా బలైన అభాగినుల ఆక్రందన వినిపించదు. కానీ వీటన్నిటినీ అణువణువునా దాచుకున్న దివాణం గోడలు ఎప్పుడు కూలతాయో, ఎలా కూలతాయో ఎవరికి తెల్సు.

